ఎస్ఎంసీలకు ఎన్నికలు

- 29న నిర్వహణకు ఏర్పాట్లు
- చేతులెత్తే పద్ధతిలో ఎంపిక
- తల్లిదండ్రుల జాబితా సిద్ధం చేస్తున్న హెచ్ఎంలు



ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 23: పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలకు నగారా మోగింది. ఈ నెల 29న ఎస్ఎంసీ ఎన్ని కలు నిర్వహించనున్నారు. అన్ని యాజమాన్యాల పరిధి లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు సభ్యులుగా చేతులెత్తి ఎన్నుకునే విధానం ద్వారా ఎన్నిక చేపట్టనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ప్రాథమిక, పాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్, మోడల్‌స్కూళ్లు, కేజీబీవీలకు సంబం. దించి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. 2019లో ఎస్ఎంసీల ఎన్నికలు నిర్వహించారు. కాగా కరోనా కారణంగా ప్రభుత్వం కమిటీల కాలపరిమితిని పొడిగిస్తూ వచ్చింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల కావడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

93,608 మంది విద్యార్థులు

జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 906, ప్రాథమికోన్నత 171, ఉన్నత పాఠశాలలు 150 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 93,608 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల పరిధిలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో పాల్గొనే విధంగా హెచ్ఎంలు నోటిఫికేషన్ జారీ చేశారు. జాబితాపై అభ్యంతరాలు తీసుకున్న అనంతరం బుధవారం తుది జాబితాను ప్రకటిస్తారు. అనంతరం 29న ఎన్నికల నిర్వహణ, కొత్త కమిటీ ఏర్పాటుతో ఆదే రోజు ఎస్ఎంసీ తొలి సమావేశం నిర్వహిస్తారు. ఈ ఎన్నిక ప్రక్రియను హెచ్ఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. పాఠశాలలోని ప్రతి తరగతిలో ముగ్గురు సభ్యులను ఎన్నుకుంటారు. వారంతా కలిసి ఎస్ఎంసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. కాగా ఎక్స్ ఆఫిషియో, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు ఉంటారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో ఉంటారు. బడిలో చదివే పిల్లల తల్లిదండ్రులే సభ్యులుగా కొనసాగుతారు. ఎప్పుడైనా వారి పిల్లలు పాఠశాలను వదిలి వెళ్తే ఈ పదవి కోల్పోతారు.

ఎస్ఎంసీల బాధ్యతలు..

కాగా పాఠశాల యాజమాన్య కమిటీలు మధ్యాహ్న భోజనం నిర్వహణ, విద్యార్థుల హాజరు, యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. దీంతో పాటు మన ఊరు మన బడి పనులను పర్యవేక్షించాలి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాలి. పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పాఠశాలలోని సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషిచేయాలి.

ఒకరికి మాత్రమే..

ఒక విద్యార్థి తల్లి, తండ్రి లేదా సంరక్షకుల్లో ఒకరికి మాత్రమే ఓటేసేందుకు అర్హత ఉంటుంది. ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలోని 50 శాతం మంది హాజరు కావాల్సిందే. చేతులెత్తే పద్ధతి లేదా మూజు వాణి ఓటుతో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ ఉంటుంది. ఈ కమిటీల్లో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్త, మహిళా సమాఖ్య సభ్యురాళ్లకు ప్రాతినిధ్యం కల్పిస్తారు.

నిబంధనల ప్రకారం ఎన్నికలు..

అశోక్, డీఈవో



ఎస్ఎంసీ ఎన్నికలను నిబంధనల ప్రకారం నిర్వహిస్తాం. ఎన్నికల్లో పొరపాట్లు లేకుండా చూస్తాం. 29న మధ్యాహ్నం వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తాం. సాయంత్రం కొత్త కమిటీలతో సమావేశం ఉంటుంది.

రేపు తుడుందెబ్బ మండల కమిటీ ఎన్నిక

తిర్యాణి, జనవరి 23: తిర్యాణి మండల కేంద్రంలో గురువారం తుడుందెబ్బ మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో తుడుందెబ్బ సంఘం నాయకులు హాజరు కావాలని కోరారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ఆసిఫాబాద్, జనవరి 23: విద్యార్థులు ఇబ్బందులు పడకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని డీఈవో అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వెండింగ్ మిషన్, ఇన్సిటర్లను మంగళవారం డీఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 15 కేజీబీవీలకు ఈ యంత్రాలు ఈసీఐఎల్ వారు ఏర్పాటు చేశారని చెప్పారు. విద్యార్థులకు కనీస వసతులను కల్పించినప్పుడే చదువుపై దృష్టి సారిస్తారని చెప్పారు. వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించినప్పుడే చదువులో ముందు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేశ్, దుర్గా ప్రసాద్, చౌహాన్, సుభాష్, భరత్, నలంద తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

ఆసిఫాబాద్, జనవరి 23: ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలోని చిర్రకుంట సెక్షన్‌లో సోమవారం రాత్రి అటవీ అధికారులు కలపను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారని ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు మండలంలోని బాబాపూర్ నుంచి ఆసిఫాబాద్‌కు వస్తున్న వాహనాన్ని(ఏపీ22వి 1202) సెక్షన్ అధికారి సాయిచరణ్ తన బృందంతో తనిఖీ చేసి పట్టుకున్నారని చెప్పారు. తనిఖీలో రెండు కలప దుంగలు లభించాయని, వాటి విలువ రూ.8,733 ఉంటుందని తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. తనిఖీల్లో బీట్ అధికారి మహేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

రిపబ్లిక్ పరేడ్‌కు విద్యార్థుల ఎంపిక

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 23: దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌కు ఆసిఫాబాద్‌లోని గిరిజన క్రీడా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆత్రం అంజలి(అథ్లెటిక్స్), తుంరం సత్యభామ(హ్యాండ్‌బాల్) పాల్గొనడానికి ప్రత్యేక ఆహ్వానం అందిందని గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు తెలిపారు. ఈ సదర్భంగా ఐటీడీఏ అధికారి కుష్బు గుప్తా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు రమాదేవి, ఏసీఎంఓ ఉద్ధవ్, ఏటీడీఓలు క్షేత్రయ్య, ఖమర్ హుస్సేన్, పురుషోత్తం, జీసీడీఓ శకుంతల, శిక్షకులు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆసిఫాబాద్, జనవరి 23: జిల్లా కేంద్రలో సీఐటీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ హేమంత్ బోర్కడే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో సురేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, రాజేందర్, త్రివేణి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

బెజ్జూరు, జనవరి 23: బెజ్జూరు మండల కేంద్రంలో మంగళవారం జనజాగృతి కళాబృందం మంచిర్యాల, కుమరం భీం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించింది. జనజాగృతి కళాబృందం టీం సభ్యులు తిరుపి, శంకర్, గణేష్, ప్రవళిక పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

'సఖి' సేవలపై ..

చింతలమానేపల్లి, జనవరి 23: మండలంలోని రవీంద్రనగర్-1, 2 కాలనీ, రుద్రాపూర్, బాలా జీఅనుకోడ గ్రామాల్లో మంగళవారం సఖి సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు, కౌన్సెలింగ్, పోలీసు, న్యాయ సహాయం, తాత్కాలిక సేవలు, 81 మహిళా హెల్ప్‌లైన్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సఖి సిబ్బంది శ్రీనిధి, రఘు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

రెవెన్యూ, అటవీశాఖ సంయుక్త సర్వే

పెంచికలపేట, జనవరి 23: పెంచికలపేట మండలంలోని ఎల్లూరు శివారులోని సర్వే నెం.338, 342, 340, 339లోని అటవీ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సంయుక్త సర్వే నిర్వహించారు. ఇప్పటి వరకు హద్దులు తేలక పోవడంతో సర్వే కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ సర్వేలో ఏడీఎస్ఎల్ఆర్ సోమేశ్వర్, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో సుధాకర్, ఆర్ఐ గోపాల్, సర్వేయర్లు శ్రీనివాస్, రామకృష్ణ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలి

- పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

కెరమెరి, జనవరి 23: ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మహారాష్ట్ర సరిహద్దులో సహ్యాద్రి పర్వత ప్రాంతంలోని ప్రకృతి సిద్ధంగా వెలిసిన గిరిజన ఆరాధ్య దైవం 8 గోత్రాల ఇలవేల్పు జంగుబాయి క్షేత్రాన్ని మంగళవారం మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంగుబాయి క్షేత్రాన్ని సందర్శించాలని గత కొన్నేళ్లుగా అనుకుంటున్నానని. కల నేడు నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆదివాసీల ప్రాచీన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. జంగుబాయ క్షేత్రంలో రోడ్డు, మంచినీరు, భక్తుల కోసం బస ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానని చెప్పారు. ఉమ్రి గ్రామం నుంచి జంగుబాయి ఆలయం వరకు రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు, కలెక్టర్ హేమంత్ బోర్కడే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నాయకుడు శ్యాంనాయక్, ఎంపీపీ మోతిరాం, జడ్పీటీసీ ద్రుపతాబాయి, ఎంపీడీవో మహేందర్, ఆలయ కమిటీ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఉట్నూర్ కుమరంభీం ప్రాంగణంలో గల పీఎంఆర్‌సీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు వెడమ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, పాయల శంకర్, గడ్డం వినోద్, పాల్వాయి హరీష్‌బాబులతో పాటు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు రాహుల్‌రాజ్‌పీఎస్, ఆశీష్‌సింగల్, బి.సంతోష్ ప్రశాంత్‌పాటిల్, ఐటీడీఏ ఇన్‌చార్జీ పీవో ఖుష్బు గుప్తా, అదనపు కలెక్టర్లు హాజరయ్యారు.

న్యాయం చేయాలని మంత్రికి వినతి

ఆసిఫాబాద్: జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్కకు 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ, యూఆర్ఎస్ ఆశ్రమ, సర్వ శిక్ష అభియాన్, గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్ పార్ట్‌టైం, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికి మినిమం బేసిక్ వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శాంతికుమారి, ఇందురావు, సుభాష్, మహిపాల్, బాలకృష్ణ, గణేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేటగాళ్లు అమర్చిన విద్యుత్ వైర్లు తగలి ఒకరి మృతి



సిడాం భీము మృతదేహం

కెరమెరి, జనవరి 23: అటవీ జంతువుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు అమర్చిన విద్యుత్ వైర్లు తగిలి మురికిలొంక గ్రామానికి చెందిన సిడాం భీము(42) మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మురికిలొంక గ్రామానికి చెందిన భీము సోమవారం రాత్రి సావర్ ఖేడ గ్రామానికి వెళ్తు మార్గ మధ్యలో విద్యుత్ వైర్లకు తగిలి మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్సై విజయ్‌లు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి భార్య భీంబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

పెంచికలపేట, జనవరి 23: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారిణి నేహాతస్లీమా అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవార భేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తనమునాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాసంగ్, వైద్య సిబ్బంది శ్రీలత, హెచ్‌వీ విక్టోరియా, నాగరాజు, ధర్మారావు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ రవి గుప్తా సూచన



మాట్లాడుతున్న డీజీపీ రవిగుప్తా

ఆసిఫాబాద్, జనవరి 23: అధికారులు సమన్వయంతో రోడ్డు ప్రమాదాల తగ్గుదలకు చర్యలు తీసుకోవాలని డీజీపీ రవి గుప్తా ఆదేశించారు. 2023 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదాల పై డీజీపీ రవి గుప్తా మంగళవారం పోలీసు ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఎస్పీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 203 సంవత్సరంలో మొత్తం 35 రోడ్డు ప్రమాదాలు జరిగాయని చెప్పారు. ఆసిఫాబాద్ డివిజన్‌లో 66, కాగజ్‌నగర్ డిఇజన్‌లో 69 ప్రమాదాలు సంభవించాయని వివరించారు. ఇందులో తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు 57, సాధారణ ప్రమాదాలు 56, మరణానికి గురైన ప్రమాదాలు, ప్రమాదం జరిగిన ఎలాంటి తీవ్రతకు గురికాని సంఘటన నమోదు అయినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్‌రావు, డీఎస్పీ కరుణాకర్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమేశ్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

పులులను రక్షించాల్సిన బాధ్యత అందరిది

కాగజ్‌నగర్, జనవరి 23: పులులను రక్షించాల్సిన బాధ్యత అందరిదని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మంగళవారం స్థానికంగా అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పులిని రక్షించడంతో అటవీ ప్రాంతం సురక్షితంగా ఉంటుందన్నారు. అలాగే పోడు రైతుల సమస్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జడ్పీ ఇన్‌చార్జీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ పులికి హాని కల్పించవద్దన్నారు. పోడు సమస్యలు ఈ ప్రాంతంలో కొన్ని పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వీటిని కూడా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పులి దాడిలో మృతి చెందిన పశువుల యాజమానులకు చెక్‌లను పంపిణీ చేశారు. అలాగే అడవుల రక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, ఎఫ్ఆర్వో రమాదేవి పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

ఆసిఫాబాద్, జనవవరి 23: జిల్లాలోని పలు చోట్ల సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జడ్పీ ఇన్‌చార్జీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ బాబురావు, మాజీ ఎంపీటీసీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎంపీటీసీ పర్వీన్‌సుల్తానా ఆధ్వర్యంలో స్వాతంత్ర సమోరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు శ్రీనాథ్, శ్రీనివాస్, యాకూబ్, సమ్మయ్య, జమీల్, కపిల్, ఆశాజ్యోతి, సంతోష్, పుణేష్, జావీద్, తిరుపతి, అరుణ్, కల్యాణ్, అంజన్న పాల్గొన్నారు.

వాంకిడి: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రయ్య, అధ్యాపకులు సురేంద్రకుమార్, సంతోష్, రాజమౌళి, శ్రీధర్, కిరణ్, తిరుపతి, సత్యం, సంతోష్, శ్రీకాంత్, అశ్విని పాల్గొన్నారు.

రాజన్న సేవలో ఎమ్మెల్సీ




ప్రసాదం అందజేస్తున్న ఆలయ సూపరింటెండెంట్

వేములవాడ, జనవరి 23: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన శాసనమండలి సభ్యుడు దండే విఠల్ దర్శించుకున్నారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించారు. ఆలయ ప్రోటోకాల్ విభాగం సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు ఎమ్మెల్సీకి శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

కాగజ్‌నగర్, జనవరి 23: కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రైల్ యాత్రీ సేవా సమితి అధ్యక్షుడు ప్రయాగ్ తివారి అన్నారు. మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ప్రయాగ్ తివారి, కార్యదర్శిగా ఎండీ షంషోద్దీన్, ట్రేజరర్‌గా పురుషోత్తం జవార్ ఎన్నికయ్యారు. రైల్ యాత్రీ సేవా సమితి సీనియర్ నాయకుడు సుభాష్ చంద్ర జైన్ మాట్లాడుతూ రైల్ యాత్రీ సేవా సమితి సేవలు పునరుద్ధరించడం అభినందనీయమని కొనియాడారు.



గాయపడ్డ కార్మికుడికి పరామర్శ

మందమర్రి టౌన్, జనవరి 23: మందమర్రి ఏరియాలో కేకే 5 గనిలో సపోర్టుమన్‌గా పని చేస్తున్న ఎండీ యాసిన్ రెండు రోజుల క్రితం గని ప్రమాదంలో గాయపడగా ఏఐటీయూసీ నాయకులు మంగళవారం ఏరియా ఆస్పత్రికి వెళ్లి యాసిన్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా కార్మికుల రక్షణ విషయంలో వెనుకాడమని తెలిపారు. ఆయన వెంట నాయకులు భీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, అక్బర్ ఆలీ, ఇప్పకాయల లింగయ్య, గాండ్ల సంపత్, ఆంథోని దినేష్, గుమ్మడి సంపత్ తదితరులు ఉన్నారు.

స్థానికేతర కాంట్రాక్టర్లతో నష్టపోతున్నాం

- టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు



మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

మందమర్రి టౌన్, జనవరి 23: సింగరేణిలో స్థానికేతరుల కోల్ ట్రాన్స్‌పోర్టు కాంట్రా క్టర్లతో నష్టపోతున్నామని బెల్లంపల్లి కోల్ టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు అన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం పలువురు విలేకరుల సమావే శంలో మాట్లాడారు. సింగిల్ లారీ ఓనర్లు పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. బొగ్గు రవాణా చేస్తున్న తమ ఉపాధిని బడా కాంట్రాక్టర్లు గండి కొడుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ విధానం వల్ల వారు తక్కువ రేటుకు టెండర్ దక్కించు కుంటున్నారని చెప్పారు. బెల్లంపల్లి, మందమర్రి, గోదావరిఖని, శ్రీరాంపూర్‌కు సంబం. దించి ఓనర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. ఈ సమస్యలపై పోరాడుతున్నా తమకు న్యాయం జరగడం లేదని తెలిపారు. ఇప్పటికైనా తమ కుటుం బాల పరిస్థితిని అర్థం చేసుకొని తక్కువ రేటుకు టెండర్లు వేయడం మానుకోవాలని కోరారు. సమావేశంలో తిరుపతి, నర్సన్న, పంక రాజేందర్, రాజేంద్రప్రసాద్, జె అశోక్, ఎం శ్రీధర్‌రెడ్డి, అశోక్, శ్రీధర్‌రెడ్డి, సాయి, కాంతి, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అక్రమాలకు అడ్డుకట్ట వేస్తాం

- పకడ్బందీగా మెడికల్ బోర్డ్

- సింగరేణి సీఎండీ ఎన్ బలరాం



అధికారులతో మాట్లాడుతున్న సీఎండీ బలరాం

శ్రీరాంపూర్, జనవరి 23: మెడికల్ బోర్డు అక్రమాలకు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)తో చెక్ పెట్టనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అన్నారు. మంగళవారం ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ రమేశ్ నేతృత్వంలో ఏసీబీ, సింగరేణి అధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న ఉద్యోగులు మెడికల్ బోర్డుకు వెళ్తే కొందరు వ్యక్తులు పైరవీలు చేసి డబ్బులు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాంటి ఉద్యోగులను ఇప్పటికే డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇతరులు ఎవరైనా కార్మికుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సింగరేణి విజిలెన్స్ విభాగం కూడా మెడికల్ బోర్డుపై నిఘా ఉంచిందని తెలిపారు. మరింత పటిష్ఠమైన నిఘా ఉండాలనే భావనంతో ఏసీబీ శాఖ సహకారం కోరుతున్నట్లు వెల్లడించారు. అనంతరం ఏసీబీ అధికారులు మాట్లాడుతూ సంస్థలో అనుమానాస్పదంగా ఉన్న ఉద్యోగుల కదలికలపై ఇకపై ప్రత్యేక నిఘా పెడతామని అన్నారు. ఉద్యోగులను అన్‌ఫిట్ చేస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సింగరేణి మెడికల్ బోర్డు ప్రక్రియ జరగాలనే యాజమాన్యం ఆలోచనను సాకారం చేసేందుకు పూర్తిగా సహాయ, సహకారాలు అందిస్తామని వివరించారు.

13 మంది కార్మికులకు పదోన్నతులు

కాసిపేట, జనవరి 23 : కాసిపేట 2వగనిలో 13 మంది కార్మికులు వివిధ కేటగిరీల్లో పదోన్నతులు పొందగా మంగళవారం గనిపై గని మేనేజర్ లక్ష్మీనారాయణ పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి పొందిన కార్మికులు ఉత్పత్తి ఉత్పాదకతను పెంచే విధంగా నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, రక్షణాధికారి సంతోష్‌రావు, పిట్ ఇంజనీర్ రఘు, సంక్షేమాధికారి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమాను వినియోగించుకోవాలి

మందమర్రి టౌన్, జనవరి 23: యూనియన్ (యూబీఐ) బ్యాంకు ఖాతా ఉన్న సింగరేణి కార్మికులు ప్రమాద బీమా పథకాన్ని వినియోగించుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బీమనాథుని సుదర్శణ్ తెలిపారు. మంగళ వారం వారు విలేకరులతో మాట్లాడారు. ఏటా కార్మికుడు 306 రూపాయలు చెల్లిస్తే అదనంగా మరో 30 లక్షలు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు.

శ్రీరాంపూర్: యూబీఐ ఖాతా కలిగిన ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా వర్తించేలా ఆ బ్యాంకుతో ఒప్పందం కుదిరినట్లు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు యూబీఐలో వేతన బ్యాంకు ఖాతా కలిగి ఉంటే ప్రమాద బీమా కోటి రూపాయలు వర్తిస్తుందని తెలిపారు.

హక్కుల పరిరక్షణకే సమ్మె



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

శ్రీరాంపూర్, జనవరి 23: కార్మికుల హక్కులు కాపాడేందుకు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (ఎస్‌సీకేఎస్-సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలో మంగళవారం బెల్ట్ కీనింగ్ కార్మికులతో నిర్వహించిన సమావే శానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. కార్మికులను కార్పొరేట్ల కట్టు బానిసలుగా, నడిచే యంత్రాలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం సరికాదన్నారు. ఇది కార్మికుల జీవితాలను నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తిండి ఖర్చు రూ.110 కోట్లు అయ్యిందని విమర్శించారు. కానీ సామాన్య కార్మికుడు మాత్రం తన కుటుంబాన్ని రూ. 4వేలతో ఎలా నెట్టుకొస్తాడని ఆయన ప్రశ్నించారు. కార్మిక హక్కులను కాపాడు కునేందుకు నిర్వహించే సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్, నాయకులు సంపత్, సమ్మయ్య, శీను, నరేశ్, సన్నీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటార్లు దొంగిలించిన నిందితుల అరెస్టు

జైపూర్, జనవరి 23: బోరు మోటార్లు దొంగతనం చేస్తున్న నిందితులను అరెస్టు చేశామని ఏసీపీ మోహన్ పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో శ్రీరాంపూర్ సీఐ రమేష్‌బాబుతో కలిసి వివరాలను వెల్లడించారు. రసూ ల్‌పల్లె స్టేజీ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్, కామెర రాజ్‌కుమార్, సల్లూరి రాకేష్ బోరు మోటారును బైక్‌పై పెట్టుకుని వెళ్తుండగా పట్టుకొన్నా మన్నారు. వారిని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకొన్నారన్నారు. దొంగతనం చేసిన ఐదింటిలో ఒకటి మందమర్రిలో, మూడు సీసీసీ నస్పూర్‌కు చెందిన గుంజపడుగు తిరుపతి అలియాస్ అశోక్‌కు అమ్మినట్లు పేర్కొ న్నారు. నిందితులు చెప్పిన వివరాల ప్రకారం తిరుపతిని, బోరు మోటార్లను స్వాధీనం చేసుకొన్నామన్నారు. ఎస్‌ఐ ఉపేందర్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

ట్రాక్టర్ బోల్తా యువకుడి మృతి

దండేపల్లి, జనవరి 23: నంబాల గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపు తప్పి పొలంలో బోల్తాపడగా కొండాపూర్ గ్రామానికి చెందిన చిలుకూరి పరందామచారి (35) అనే యువకుడు మృతి చెందాడు. గూడెం వెళుతున్న పరందామ చారి ద్వారక నుంచి అటు వైపు వెళుతున్న ట్రాక్టర్ ఎక్కి ఇంజన్‌పై కూర్చున్నాడు. డ్రైవర్ అతి వేగంగగా నడపడంతో అదుపు తప్పి పొలంలో బోల్తా పడింది. పరందామ చారి ట్రాలీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి సోదరుడు నాగభూషణచారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వెల్లడించారు.



పరందామ చారి (ఫైల్)

గుడుంబా స్థావరాలపై దాడులు

నెన్నెల, జనవరి 23: చిన్న, పెద్ద లంబాడి తండాలు, నార్వాయిపేటలో గుడుంబా తయారీ కేంద్రాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ సమ్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. 200 లీటర్ల బెల్లం పానకాన్ని పార బోశారు. పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని నార్వాయిపేటకు చెందిన గోపావతు లక్ష్మిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు చెప్పారు. లంబాడితండాకు చెందిన లావుడియా రమాదేవిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

NTR CINEMAS - 9030161717


రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - నరసాపూర్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి
పివిఆర్ - ఎర్రమంజిల్ | శౌలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ - ముసారాంబాగ్ | సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సినిమాస్ - చందానగర్
ఆత్రేయమ్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్‌ఎల్ సోమ - మల్లాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జీ.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిబికార్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట్
జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
 | జె.పి.సినిమాస్ - చందానగర్

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

GLOBAL CINEMAS LLP

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట

GANESH BHARI 9296509333



సప్తగిరి 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | సంధ్య 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | కుమార్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ | శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | ఈశ్వర్ 70 - అత్తాపూర్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | తాళ్కూరి 70 - ఇసిఐఎల్ | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | BR హైటెక్ - మాదాపూర్ | ప్రణవ్ 70 ఎంఎం - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | శ్రీరామ గోల్డ్ - అంబర్‌పేట్ | విమల్ 70 ఎ/సి - బాలానగర్ | ఆరాధన 70 - తార్నాక
 | | | VLS శ్రీదేవి 70 - చిలకలగూడ

SANKRANTI KING విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రెస్టేస్ మాల్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్‌2 నోవు - మల్లాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
| జె.పి.సినిమాస్ - చందానగర్

నకిలీ 'పోచంపల్లి'!



వస్త్ర దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం

- పోచంపల్లి ఇక్కత్ పేరిట ప్రింటింగ్ చీరలు
- భూదాన్‌పోచంపల్లిలో విజిలెన్స్ తనిఖీలు
- 200 ప్రింటింగ్ చీరలు సీజ్
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23: పోచంపల్లి ఇక్కత్ పేరిట విక్రయిస్తున్న 200 ప్రింటింగ్ చీరలను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూ.30వేల విలువైన చీర రూ.1,200, రూ.7 వేల విలువైన చీర రూ.300కే విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ పేరుతో నకిలీ పట్టు చీరలు అమ్ముతున్నారనే ఫిర్యాదుతో తెలంగాణ ఎన్‌ఫోర్స్‌మెంట్, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లిలోని వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సూరత్ తదితర ప్రాంతాల నుంచి ప్రింటింగ్, పవర్‌లూమ్ మిల్లులపై తయారైన వస్త్రాలను చేనేత వస్త్రాలుగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలుగా విక్రయిస్తున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి వారి నుంచి వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ - ఏకేఎల్‌బీ హ్యాండ్లూమ్ మార్కెట్‌లోని పలు వస్త్ర దుకాణాలను పట్టణంలోని ప్రధాన రహదారిపై గల మరికొన్ని వస్త్ర దుకాణాలపై దాడులు జరిపి నకిలీ చీరలు, ప్రింటింగ్ చీరలు, మిల్లు వస్త్రాలను సీజ్ చేశారు. పట్టణంలోని 12 దుకాణాల నుంచి సుమారు 200 ప్రింటింగ్ చీరలను స్వాధీనం చేసుకున్నారు. చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంఘించడంతో పాటు పోచంపల్లి ఇక్కత్ చీరల డిజైన్లను ప్రింటింగ్ చేసిన వస్త్రాలను విక్రయించడం నేరమని వెంకటేశం చెప్పారు. చేనేత రక్షణ చట్టం సెక్షన్-6 కింద వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ యాక్ట్-జీఐఏ (పేటెంట్ హక్కులు) కలిగిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లను కొందరు బడా మిల్లు వ్యాపారులు ప్రింటింగ్ చేసి అతి చౌక ధరకు విక్రయిస్తూ తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఇటీవల భూదాన్‌పోచంపల్లి సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు చేనేత కార్మికులు విన్నవించుకున్నారు. ఇదే సమస్యపై 'పేటెంట్‌కు పోటు.. చేనేతకు చేటు' శీర్షికన ఈ నెల 15న 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. నకిలీ చీరల విక్రయాలను నియంత్రించాలని తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశం చెప్పారు.

అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు

భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో నెగ్గిన తీర్మానాలు

- అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రవేశపెట్టిన కౌన్సిలర్లు
- కొత్తగూడెంలో అవిశ్వాసానికి కలెక్టర్‌కు వినతి పత్రం
- మీర్‌పేటలోనూ తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మునిసిపాలిటీలో అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తిన కౌన్సిలర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునిసిపల్ రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. భువనగిరి జిల్లా భువనగిరి, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో మంగళవారం పెట్టిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గాయి. భువనగిరి మునిసిపాలిటీలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు 15, కాంగ్రెస్‌కు 11, బీజేపీకి 7, ఇతరులు ఇద్దరు గెలిచారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ తరఫున 20, కాంగ్రెస్ నుంచి 9, బీజేపీ నుంచి ఆరుగురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి వీరిలో 31 మంది హాజరయ్యారు. తీర్మానాన్ని బలపరుస్తూ అంతా (బీఆర్‌ఎస్ 16, కాంగ్రెస్ 9, బీజేపీ 6) చేతులెత్తారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. సమావేశానికి చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు వారికి మద్దతుదారులైన ఇద్దరు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. వ్యక్తిగత కారణాల పేరిట తీర్మానానికి ముందే చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తమ పదవులకు రాజీనామా చేశారు. అలాగే, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ జయబాబుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఇక్కడ మొత్తం 15 వార్డులు ఉండగా.. 2020లో జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, సీపీఎం నుంచి ఒకరు గెలుపొందారు. తాజా రాజకీయ పరిణామాల్లో బీఆర్‌ఎస్ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి 10 మంది, సీపీఎం నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి హాజరైన 13 మందీ చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం నెగ్గినట్లు ప్రిసైడింగ్ అధికారి, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో చైర్మన్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించడం గమనార్హం. ఇక, కొత్తగూడెం మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని తొలగించేందుకు అవిశ్వాస తీర్మానానికి అవకాశం కల్పించాలని కోరుతూ 22 మంది కౌన్సిలర్లు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డా. ప్రియాంక అలాకు వినతి పత్రం అందజేశారు. అలాగే, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేటలోనూ అవిశ్వాసానికి రంగం సిద్ధమవుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ నుంచి ముగ్గురు సభ్యులే గెలిచారు. వారిలో ఒకరు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ తరఫున 19 మంది; బీజేపీ తరఫున 16 మంది గెలిచారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముగ్గురు బీఆర్‌ఎస్, ఒక ఇండిపెండెంట్, మరో బీజేపీ సభ్యుడు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో, ఆ పార్టీ బలం ఏడుకు చేరింది. బీజేపీకి ప్రస్తుతం 14 మంది సభ్యులు ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్, బీజేపీ సభ్యులు ప్రతిపాదిస్తున్న అవిశ్వాస తీర్మానానికి బీఆర్‌ఎస్‌లోని మెజారిటీ సభ్యులు కూడా అంతర్గతంగా మద్దతు తెలుపుతున్నట్టు సమాచారం. అవిశ్వాసం నెగ్గితే బీజేపీకి మేయర్, కాంగ్రెస్‌కు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలని ఒప్పందం సైతం చేసుకున్నట్టు తెలిసింది.

యువకుడి చేతిలో పేలిన బాణసంచా

నేరేడుచర్లలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత బయట కొందరు యువకులు బాణసంచా కాల్చారు. నేరేడుచర్లలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త అరిగెల రవి బాణసంచా కాల్చుతుండడంతో పొరపాటున అది చేతిలో పేలడంతో కుడిచేతి వేళ్లు తెగిపోయాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.

అవిశ్వాసాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు

- హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన మునిసిపల్ చైర్‌పర్సన్‌లు
- ప్రభుత్వానికి నోటీసులు జారీ



హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలను అడ్డుకోవాలని కోరుతూ పలు మునిసిపాలిటీల చైర్‌పర్సన్‌లు, నగరాల మేయర్‌లు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఇప్పటికే సింగిల్ జడ్జి వీరి పిటిషన్‌లను కొట్టేయడంతో ఆ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీళ్లు దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌లను మంగళవారం విచారణకు స్వీకరిస్తూ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన ప్రక్రియను అడ్డుకోవాలని కోరుతూ సదాశివపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పి. జయమ్మ, జనగాం మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఆంథోల్‌జోగిపేట మునిసిపల్ చైర్‌పర్సన్ గూడెం మల్లయ్య, ఆలేరు మునిసిపల్ చైర్‌పర్సన్ వి. శంకరయ్య, జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. పిటిషనర్‌ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్ రెడ్డి వాదనలు వినిపిస్తూ తెలంగాణ మునిసిపాలిటీస్ యాక్ట్ - 2019 సెక్షన్ 37లో అవిశ్వాస తీర్మానాన్ని ఎలా ఆమోదించాలన్న విధానాన్ని పేర్కొనలేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యల ప్రస్తావన లేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు సంబంధించిన స్పష్టమైన రూల్స్ ఆమోదం పొందే వరకు అప్పీలుదారులపై అవిశ్వాస తీర్మానం పెట్టడం చెల్లదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ యాక్ట్ - 1965లోని సెక్షన్ 46కు విరుద్ధంగా కొత్త మునిసిపాలిటీ చట్టంలోని సెక్షన్ 37 ఉందని వివరించారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం వివరణ ఇవ్వాలని పేర్కొంటూ మునిసిపల్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ కం కమిషనర్, మునిసిపాలిటీలు ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్‌లకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

ఈ నెలాఖరులోనే 'అసెంబ్లీ సమీక్షలు'

- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం
- గులాబి బాసును కలిసిన కేటీఆర్, హరీశ్
- పార్లమెంట్ స్థానాల సమీక్షపై నివేదిక అందజేత

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షను ఈ నెలాఖరులోనే నిర్వహించాలని బీఆర్‌ఎస్ పార్టీ నిర్ణయించింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఈ మేరకు కేటీఆర్, హరీశ్‌రావుకు నిర్దేశించారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బీఆర్‌ఎస్ సమీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ సమీక్షల్లో పలువురు నేతలు, కార్యకర్తల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో కూడిన నివేదికను ఇద్దరు నేతలు కేసీఆర్‌కు అందించారు. మంగళవారం వారిద్దరూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కు వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ స్థానాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలపై చర్చ జరిగింది. ఈ సమీక్షలను ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నా దాన్ని ఇంకొంత ముందుకు జరపాలని నిర్ణయించారు. ఈ నెలాఖరు నుంచే వాటిని ప్రారంభించాలని దానికి తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని కేసీఆర్ సూచించారు. ఈ సమీక్షలు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోనే జరపాలని అనుకున్నారు. కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారు.

గొర్రెల స్కాం నిందితుడికి హైకోర్టులో ఎదురుదెబ్బ

- క్వాష్ పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గొర్రెల పెంపకం స్కాంలో నిందితునిగా ఉన్న మేడ్చల్ జిల్లా పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గొర్రెల పెంపకం పథకంలో అవినీతికి పాల్పడ్డారని, అక్రమంగా తప్పుడు ఖాతాల్లోకి నిధులను మళ్లించారంటూ గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడానికి మంగళవారం హైకోర్టు నిరాకరించింది. ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదని, గొర్రెల ఫిట్‌నెస్ పరిశీలన, సర్టిఫికెట్‌ల జారీ వంటి తనకు కేటాయించిన విధులను మాత్రమే తాను నిర్వహించానని ఆయన తెలిపారు. నిధులకు సంబంధించిన ఏ బాధ్యతలు తనకు లేవని, అందువల్ల కేసును కొట్టివేయాలని కోరుతూ ఏ-4గా ఉన్న ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ గత ఏడాది ఆగస్టులో లావాదేవీలు జరిగితే అదే ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కేసు పెట్టారని పేర్కొన్నారు. ఈ కేసులో ఏ-1పై కఠిన చర్యలు తీసుకోవద్దని ఇదే హైకోర్టు ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తనకు సైతం అవే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఏసీబీ తరఫున న్యాయవాది విద్యాసాగర్ రావు వాదనలు వినిపిస్తూ.. గొర్రెల ట్యాగింగ్, లోడింగ్, ఫొటోగ్రఫీ, పోర్టల్‌లో వివరాల నమోదు వంటి విధులకు పిటిషనర్ బాధ్యుడని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సోమవారం సాయంత్రమే ఈ కేసును ఏసీబీకి అప్పగించినట్టు ప్రభుత్వం పేర్కొందని, ఈ దశలో జోక్యం చేసుకోవడం భావ్యం కాదని పేర్కొంటూ క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్టు ప్రకటించింది.

కాంగ్రెస్‌లో పోటాపోటీ!

లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముమ్మరం.. నెలాఖరులో పీఈసీ భేటీ.. 2, 3 పేర్లు కేంద్రానికి

- ఖమ్మం నుంచి అయితే సోనియా.. లేకుంటే నువ్వా.. నేనా?
- రేసులో రేణుకా చౌదరి, పొంగులేటి సోదరుడు, ఇతరులూ
- నల్లగొండ, భువనగిరిల్లో ముగ్గురు నేతల ప్రయత్నాలు
- మల్కాజిగిరి సీటుపై కుసుమ్, మైనంపల్లి, ఇతరులూ ఆశ
- నిజామాబాద్‌లో దిల్ రాజు?
- వరంగల్‌లో అద్దంకి దయాకర్?

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో కనీసం 12 సీట్లు గెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా దీటైన అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. సామాజిక సమీకరణలు, గెలుపు అవకాశాలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని పార్టీ ముఖ్య నాయకులు ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. నెలాఖరులో జరిగే ప్రదేశ్ ఎన్నికల కమిటీ(పీఈసీ) సమావేశంలో చర్చించి.. నియోజకవర్గానికి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున పేర్లను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనున్నట్లు చెబుతున్నారు. వీటిలో ఖమ్మం స్థానానికి పోటీ తీవ్రంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలంటూ ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని కోరుతూ టీపీసీసీ ఇప్పటికే తీర్మానాన్ని ఆమోదించి పంపిన సంగతి తెలిసిందే. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలా.. వద్దా అన్న సందిగ్ధంలో సోనియా ఉన్నట్లు చెబుతున్నారు. పోటీకి ఆమె అంగీకరిస్తే ఖమ్మం నుంచే పోటీ చేయించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఒక స్పష్టతకు వచ్చింది. ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆమె నిర్ణయించుకుంటే ఇక్కడ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాతో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఉన్నారు. మరో వైపు, తన సోదరుడు ప్రసాద్‌రెడ్డికి ఖమ్మం టికెట్ ఇప్పించుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావు, పాలేరు నియోజకవర్గ నేత రాయల నాగేశ్వర్‌రావు తదితరులూ తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక, అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టికెట్ దక్కని పటేల్ రమేశ్ రెడ్డికి లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ టికెట్ హామీ ఇచ్చారు. ఇక్కడి నుంచి పోటీకి తాను సిద్ధమని మాజీ మంత్రి జానారెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఆయనకు నల్లగొండ టికెట్ ఇస్తే.. రమేశ్ రెడ్డిని భువనగిరి నుంచి పోటీ చేయించే అవకాశం ఉన్న ట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కానీ, భువనగిరి టికెట్‌పైనే ఆశలు పెట్టుకుని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి కొద్ది నెలలుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ, భువనగిరి సీట్లు ఎట్లా సర్దుబాటు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మల్కాజిగిరి నుంచి టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కుసుమ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిద్దరూ కాకుండా అనూహ్యంగా కొత్త పేర్లు కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉంది. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లే ముందు సదరు నేతలు ఆయన్ను కలిసి మల్కాజిగిరి సీటును తమకు కేటాయించాలంటూ కోరారు. ఆ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్‌రావునూ వారు కలిసి అభ్యర్థించారు. హైదరాబాద్ నుంచి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్, పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, ప్రముఖ ఫార్మా కంపెనీ అధినేత ఒకరి పేరు ప్రధానంగా పరిశీలనలో ఉంది. నిజామాబాద్ నుంచి ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు పేరు ప్రధానంగా పరిశీలిస్తున్నారు. జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్, మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబాబాద్ సీటును లంబాడాలకు కేటాయిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ సీటును ఆదివాసీ నేతకు కేటాయించే అవకాశం ఉంది. ఇక, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలకు సంబంధించి నాగర్‌కర్నూల్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, వరంగల్ నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కుమారుడు వంశీ పేర్లు ప్రధానంగా పరిశీలిస్తున్నారు.

రేపు బూత్ లెవల్ ఏజెంట్లతో ఖర్గే సమావేశం

లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన బూత్ లెవల్ ఏజెంట్లతో గురువారం ఎల్బీ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తోంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరగనుంది. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ముఖ్య నేతలూ పాల్గొననున్న ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశానికి తరలి రావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం వారికి పిలుపునిచ్చారు.

తెలంగాణలోనే రిచెస్ట్.. రంగారెడ్డి జిల్లా

- 2,3 స్థానాల్లో హైదరాబాద్, సంగారెడ్డి
- తలసరి ఆదాయం ఆధారంగా గుర్తింపు
- తెలంగాణ ఎకానమీ -2023 నివేదిక

హైదరాబాద్, జనవరి 23 : రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా రంగారెడ్డి జిల్లా నిలిచింది. తెలంగాణ ఎకానమీ-2023 పేరిట రాష్ట్ర ప్రణాళికా విభాగం ఓ నివేదిక విడుదల చేసింది. ఇందులో తలసరి ఆదాయం ప్రకారం రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాల జాబితాను పేర్కొంది. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు వరుసగా ఆ తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి.

తెలంగాణ ఎకానమీ-2023 ప్రకారం రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.8,15,996. రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ జిల్లా తలసరి ఆదాయం రూ. 4,03,214. మూడో స్థానంలో నిలిచిన సంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ. 3,08,166గా ఉంది. ఈ గణాంకాల ప్రకారం హైదరాబాద్ వాసుల కంటే రంగారెడ్డి జిల్లా వాసులే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తున్నారు. ఐటీ హబ్ కారణంగానే రంగారెడ్డి రిచెస్ట్ జిల్లాగా మారిందని నిపుణులు చెబుతున్నారు. స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడిడిపి) పరంగా కూడా తెలంగాణలోని జిల్లాల జాబితాలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. జిల్లా తలసరి ఆదాయం ఆ ప్రాంతంలోని వ్యక్తుల సంవత్సర సగటు ఆదాయాన్ని తెలియజేస్తోంది. ఇక, తలసరి ఆదాయం ఆధారంగా దేశంలో టాప్-10 ధనిక రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. ఈ జాబితాలో సిక్కిం మొదటి స్థానంలో ఉండగా.. గోవా రాష్ట్రం రెండో స్థానంలో ఉంది.

ACTION PACKED EMOTIONAL ENTERTAINER విజయవంతమైన 2వ వారం



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రెస్టేస్ మాల్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్‌2 నోవు - మల్లాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
| జె.పి.సినిమాస్ - చందానగర్



ఆధార్ కష్టాలు

- నెలాఖరుతో ముగియనున్న అప్‌డేట్ గడువు
- కేంద్రాల వద్ద జనం బారులు
- ప్రభుత్వ పథకాల కోసం తప్పనిసరి
- టోకెన్ పద్ధతి అమలు చేస్తున్న నిర్వాహకులు
- తెల్లవారుజాము నుంచే క్యూ కడుతున్న ప్రజలు

మంచిర్యాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వపరంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో మరోమారు ప్రజలు ఇబ్బందులు పడాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. రేషన్ షాపులు మొద లుకొని విద్యార్థులు, ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణాలు చేసే మహిళల వరకు ఆధార్ కార్డును ప్రభుత్వం తప్పని సరి చేసింది.

పైగా తాజా ఫొటో చేర్చాలనే నిబంధన ఉందనే ప్రచారం కారణంగా ప్రజలంతా ఆధార్ కార్డు అప్‌డేట్ సెంటర్ల వైపు పరుగులు తీస్తున్నారు. కేవైసీ చేసుకొనేందుకు ఈ నెలాఖరును తుది గడువుగా పేర్కొనడంతో ఇంటిల్లిపాది కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

రేషన్ కార్డులకు కేవైసీ తప్పనిసరి

రేషన్ కార్డుల లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యుల పూర్తి ఆధారాలు కొత్తగా చేర్చాలంటూ ప్రభుత్వం నిబంధన విధించడంతో కేంద్రాల వద్ద జనం క్యూ కడుతున్నారు. చౌక ధరల దుకాణాల్లో రేషన్ కార్డులతో ఆధార్ అనుసంధానం చేసినప్పటికీ కొంతమంది వివరాలు ఈ పాస్ యంత్రాల్లో కానరావడం లేదు. గతంలో సేకరించిన వేలి ముద్రలు, ఐరిష్‌లు ప్రస్తుతం సరిపోకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కేవైసీ అప్‌డేట్ కావాలనే నిబంధనను ప్రభుత్వం విధించింది. కేవైసీ అప్‌డేట్ చేస్తే అసలైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ అందే అవకాశం ఉండటంతో ఈ నిబంధనను అమలు చేస్తున్నారు. తద్వారా బోగస్ లబ్ధిదారులను ఏరివేసేందుకు ప్రభుత్వానికి వెసలుబాటు కలిగే అవకాశం ఉండటంతో పై విధంగా నిర్ణయం తీసుకుంది. కేవైసీ అప్డేషన్ కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రెండు మూడు నెలల సమయం ఇచ్చింది. తుది గడువు ఈ నెల 31వ తేదీతో ముగియనుంది.

ఆర్టీసీ ప్రయాణాలకూ తప్పనిసరి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. అయితే ఎప్పుడో దిగిన ఫొటోలతో ఆధార్‌కార్డులు ఉండటంతో సిబ్బంది ప్రయాణికురాలిని పోల్చుకోవడం కష్ట సాధ్యంగా మారింది. ఈ క్రమంలో ఆధార్‌కార్డుపై తాజా ఫొటో చేర్చాలనే నిబంధన విధించినట్లు ప్రస్తుతం వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఫొటో స్పష్టంగా కనిపించక పోవడం వల్ల బస్సుల్లో ప్రయాణాలకు అనుమతించరనే ఉద్దేశ్యంతో మహిళలు కేవైసీ అప్డేషన్ కోసం కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు.



కేవైసీ కోసం ఆధార్ కేంద్రంలో జనం

టోకెన్ పద్ధతి అమలు

రేషన్ షాపులకు మినహా, ఇతర పథకాలకు కేవైసీ కోసం ప్రభుత్వం కటాఫ్ తేదీని నిర్ణయించలేదు. అయినప్పటికీ ఉదయం ఐదు గంటల నుంచే ప్రజలు కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 2 లక్షల పైచిలుకు ఆధార్ కార్డులు ఉండగా, ఒక్కో కుటుంబంలో ఐదారు గురు సభ్యులు ఉన్నారు. ప్రతీ కుటుంబంలోని వారందరూ విధిగా ఆధార్ కార్డు కేవైసీ అప్‌డేట్ చేసుకోవలసిన అవసరం ఉంది. మరోవైపు రేషన్ కార్డులకు ప్రభుత్వం ఈనెల 31న కటాఫ్ తేదీగా ప్రకటించడంతో ప్రస్తుతం కుటుంబాలు మొత్తం కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ప్రజల తాకిడి పెరగడంతో ఆధార్ కేంద్రాలైన బ్యాంకులు, ఈ సేవా, పోస్టాఫీస్ కార్యాలయాల్లో టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా కేంద్రాన్ని బట్టి 25 నుంచి 50 మందికి రోజు టోకెన్లు జారీ చేస్తున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు టోకెన్లు పొందాలంటే తెల్లవారు జామున ఐదు గంటల నుంచే మహిళలు, పిల్లలతో కలిసి కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. ఒక్కోసారి రెండు మూడు రోజుల పాటు టోకెన్ కోసం వెళ్లాల్సి వస్తుందని పలువురు ఆవేదన చెందుతున్నారు.

టోకెన్లు దొరకడం లేదు..

రాసమల్ల కుమార్, మంచిర్యాల



కొన్ని బ్యాంకుల్లో రోజుకు కేవలం 25 మందికే టోకెన్లు ఇస్తున్నారు. దీంతో నాలుగు గంటలకే కేంద్రం వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి చేరుకోవలసి వస్తోంది. అయినా జనం ఎక్కువగా ఉండి టోకెన్లు లభించక రెండు మూడుసార్లు వెనుదిరగాల్సి వచ్చింది. దీంతో మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. పిల్లలను స్కూల్‌కు పంపకుండా కేంద్రాల చుట్టూ తిప్పాల్సి వస్తోంది. గంటల తరబడి క్యూలో ఉన్నా కొన్ని సార్లు ఆపరేటర్లు లేరనే సమాధానం వస్తోంది. ప్రజల బాధలు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కేవైసీ గడువు పెంచాలి.

మత్తడి వాగు ప్రాజెక్టు తూము ధ్వంసం

నెన్నెల, జనవరి 23: గుర్తు తెలియని వ్యక్తులు తూమును ధ్వంసం చేయడంతో 500ల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు నిలిచిపోయింది. జోగాపూర్ మత్తడి వాగు ప్రాజెక్టు కుడి కాలువ తూమును మూడు రోజుల కిందట దుండగులు ధ్వంసం చేశారు. తూము షెట్టర్ కూరుకుపోవడంతో గొళ్లపల్లి, ఘన్‌పూర్, మైలారం గ్రామాల ఆయకట్టు పొలాలకు నీరు రావడం లేదు. ఇరిగేషన్ అధికారులకు, పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేసినట్టు సర్పంచ్ ఇందూరి శశికళ తెలిపారు. వరి నాట్లు సాగుతున్న ప్రస్తుత తరుణంలో సాగు నీరందక పనులు నిలిచిపోయాయని రైతులు వాపోతున్నారు. నీరు పారించక పోతే ఈ పాటికే నాట్లు వేసిన పొలాలు ఎండిపోతాయని అంటున్నారు. ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారులు తూము రిపేరు చేయించాలని రైతులు కోరుతున్నారు.

బాలికను గర్భవతిని చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 23 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువున్న బాలికను గర్భవతిని చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ రాజు తెలిపారు. ఆసుపత్రి వైద్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితుడు బెల్లంపల్లికి చెందిన యువకుడని తెలిపారు. మాతాశిశు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక, శిశువును డిశ్చార్జ్ చేసిన అనంతరం తమ ఆధీనంలోకి తీసుకోనున్నట్లు మదర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ అధికారి ఆనంద్ తెలిపారు. బాలిక, శిశువుకు రక్షణ కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం

మందమర్రిటౌన్, జనవరి 23 : పట్టణంలోని దీపక్‌నగర్‌కు చెందిన కుంచాల అంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మంగళవారం మందమర్రి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ. 17,020ను ఆర్థిక సహాయం అందజేశారు. అంజనేయులు వాకర్స్ అసోసియేషన్‌లో సభ్యుడిగా ఉండేవాడని, అతని మరణం తీరని లోటని వాకర్స్ సభ్యులు రాజశేఖర్, గురు ప్రసాద్, రాజేశంలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్, సత్యం, శేఖర్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా వెంకట్ ఏకగ్రీవంపై సంబరాలు

జన్నారం, జనవరి 23: విద్యార్థి నాయకుడు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం జన్నారంలో కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు సుభాష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కరుణాకర్, రియాజ్‌పసివుల్లా, రమేష్, రజక్, ఇందయ్య, రాకేష్, రఘువర్ధన్, రాజేష్, అరుణ్, బన్నీ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీవో శ్రీనివాస్

భీమారం, జనవరి 23: ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆర్టీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం భీమారం బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. మద్యం తాగి, అతి వేగంగా వాహనాలు నడపవద్దన్నారు. అలాగే ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి నడపాలని, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

నస్పూర్, జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని విలేజ్ శ్రీరాంపూర్‌లో మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి లక్ష్మన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, తీగల్‌పహాడ్ ఏరియా కార్యదర్శి బాకం బానేష్, నాయకులు రాజలింగు, తిరుపతి, సాయి, మహేష్, అఖిల్, కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, జనవరి 23: శ్రీరామ పాఠశాలలో శ్రీచైతన్య పాఠశాల పేరుతో అడ్మిషన్‌లు తీసుకుంటున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్‌కుమార్ మంగళవారం ఎంఈవోకు వినతిపత్రం అందించారు. కనీస సౌక ర్యాలు లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నారని, పుస్తకాలు, మెటీరియల్ విక్రయిస్తూ వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అరుణ్, కార్తీక్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లి, జనవరి 23: బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2024-25 సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ షబానా అన్సారీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 40 సీట్లు ఉన్నాయని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం పాఠశాలకు వచ్చి సర్టిఫికెట్లు అందించాలన్నారు. ఇంటర్ ఎంపీసీలో 40, బైపీసీలో 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 6లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన భోజనంతోపాటు విద్యను అందిస్తామన్నారు. 7569349040, 9502724286లో సంప్రదించాలన్నారు.

చెన్నూరు: చెన్నూరులోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతిలో అడ్మిషన్లు, 6 నుంచి 8వ తరగతిలో ప్రవేశానికి వచ్చిన వారికి అడ్మిషన్‌లు ఇస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, లేదా నేరుగా అడ్మిషన్ దరఖాస్తులను పాఠశాలలో ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 6వ తేదీ లోగా దరఖాస్తులను చేసుకోవాలని కోరారు.

రాష్ట్రపతిని పిలవకపోవడం సరైంది కాదు

కాసిపేట, జనవరి 23: అయోధ్యలో జరిగిన బాల రాముని ప్రాణ ప్రతిష్ఠకు ఆదివాసీ బిడ్డ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పిలవకపోవడం సరైంది కాదని ఆదివాసీ తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు అన్నారు. మంగళవారం కొండాపూర్‌యాపలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతిని పిలువకుండా అవమానించారని, ఇది ఆదివాసీలను అవమానించడమేనన్నారు. నాయకులు వెడ్మ కిషన్, రమేష్, తిరుపతి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు

ఏసీసీ, జనవరి 23 : జాతీయ ఓటరు దినోత్సవం ఈనెల 25ను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలను మంగళవారం జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహించారు. ఓటింగ్ లైక్ నథింగ్, ఐ ఓట్ షూర్ అనే అంశం మీద నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో మంచిర్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని శివరంజనీ ప్రథమ, చెన్నూరు చిన్నముని పబ్లిక్ స్కూల్ విద్యార్థిని హాసిత ద్వితీయ, జన్నారం స్లేట్ హైస్కూల్ విద్యార్థిని అదిబాసాహెర్ తృతీయ స్థానంలో నిలిచారు.

వ్యాసరచన పోటీల్లో కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గెడ్డం సందేశ్ ప్రథమ, మంచిర్యాల సెవెన్‌హైస్కూల్ విద్యార్థిని గుండా వైష్ణవి ద్వితీయ, కుష్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హారిక తృతీయ స్థానంలో నిలిచారు. పోటీలను సమగ్రశిక్ష కోఆర్డినేటర్లు చౌదరి, రాజ్‌కుమార్, సత్యనారాయణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు రాజేశ్వరి, రాజన్న, నరసింహులు వ్యవహరించారు. పోటీల్లో విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించనున్నట్లు సెక్టోరియల్ అధికారి చౌదరి తెలిపారు.

టీఎన్‌జీవో సభ్యత్వ నమోదు

చెన్నూరు, జనవరి 23: టీఎన్‌జీవో చెన్నూరు తాలూకా యూనిట్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టినట్లు తాలూకా అధ్యక్షుడు మామిడి రాజన్న తెలిపారు. ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల్లో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు చేశామన్నారు. ఎవరైనా నమోదు చేసుకోని వారు ఉంటే చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, మల్లయ్య, గోపాల్, రాంకుమార్, దివాకర్, సత్యనారాయణ, కరీం పాల్గొన్నారు.

ప్రేమ విఫలమైందని ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ మృతి

కోల్‌సిటీ, జనవరి 23: ప్రేమ విఫలమైందని మంచిర్యాలకు చెందిన ఎండీ సలీం(30) సోమవారం పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతి చెందాడని గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు పేర్కొన్నారు. మంచిర్యాలలో ఆర్టీసీ బస్సు ఎక్కిన సలీం పురుగుల మందు తాగుతూ సోషల్ మీడియాలో మిత్రులకు మెసేజ్ పెట్టాడని, గోదావరిఖనికి వచ్చే సరికి తాను పురుగుల మందు తాగానని చెప్పడంతో ప్రయాణికులు బస్టాండ్‌లో దింపారు. గోదావరిఖనిలోని బంధువులు అతన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పోలీసులు పేర్కొన్నారు.

ప్రజాదరణను చూసి ఓర్వలేక రాహుల్‌ను అడ్డుకుంటున్నారు



మంచిర్యాలలో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏసీసీ, జనవరి 23: కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకుంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలో రాహుల్‌గాంధీకి మద్దతుగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఐబీ చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, చిట్ల సత్యనారాయణలు మాట్లాడుతూ అస్సాంలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్ర సందర్భంగా సోమవారం అస్సాంలోని ఆలయ దర్శనానికి రాహుల్‌ను అనుతించకుండా అడ్డుకోవడం, పాదయాత్రకు ముందుగా ఇచ్చిన అనుమతిని రద్దు చేయడం బీజేపీ కుట్ర అన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో కమలనాథులు రాహుల్‌ను అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దేశమంతా రాహుల్‌కు బాసటగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ వసుంధర, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

జన్నారం: అస్సాంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న యాత్రపై జరిగిన దాడికి నిరసనగా జన్నారంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ముజాఫర్ ఆలీ, మోహన్‌రెడ్డి, బాలరాజు, రజాక్, రియాజుద్దీన్ పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

భీమిని, జనవరి 23: ఎంపీ డీవో కార్యాలయంలో ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరిలక్ష్మణ్ అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు పలు అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ నెలాఖరుతో సర్పంచుల పదవీ కాలం ముగియనున్న సందర్భంగా చివరి సర్వసభ్య సమావేశం కావడంతో అధికారులు సర్పం చులను సన్మానించారు. తిమ్మాపూర్ భూముల వ్యవహారంపై సర్పంచ్ ఇందూరు భూమయ్య మాట్లాడుతూ 600 ఎకరాల్లో సర్వే నంబరు 1 నుంచి 59 నంబర్లలో భూమి రీ సర్వేలు చేపట్టినా కూడా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లంపల్లి ఏఎంసీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా, వైస్ ఎంపీపీ చిలుముల మధు, ఎంపీడీఓ జవహర్‌లాల్, తహసీ ల్దార్ బికర్ణదాస్, ఎంపీవో సఫ్దార్ అలీ, తాండూర్ ఎఫ్ఎస్‌వో సువర్ణ, సర్పంచులు ఎల్లాగౌడ్, సంతోష్, కవిత, తులసీబాయి, ఎంపీటీసీలు మమత, సంతోష్, ఏఈపీఆర్ రాంచందర్, ఏపీఓ భాస్కర్‌రావు, పాల్గొన్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు



తనిఖీలు చేస్తున్న తూనికలు, కొలతల అధికారులు

కాసిపేట, జనవరి 23: తూకాల్లో రైతులను, వినియోగదారులను మోసం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని తూనికల కొలతల కరీంనగర్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ విజయసారధి అన్నారు. మంగళవారం సోమగూడెం, కాసిపేట, దేవాపూర్‌లలోని దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పత్తి కమీషన్ ఏజెంట్లు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నప్పుడు అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని తెలిపారు. ప్రతీ దుకాణదారుడు లైసెన్స్ రెన్యువల్‌తో పాటు తరాజు, బాట్‌లకు ప్రభుత్వ సీల్ వేయించుకోవాలని సూచించారు. కాసిపేట రోడ్డుపై పత్తితూకం వేస్తున్న కమీషన్ ఏజెంటుకు రూ. 5 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా రోడ్లపై అక్రమంగా పత్తి కొనుగోళ్లు చేపట్టరాదన్నారు. తూనికలు, కొలతల్లో అక్రమాలు జరుగుతున్నట్లు వినియోగదారుడు గమనిస్తే జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని తూనికల కొలతల జిల్లా ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వర్ అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ శంకర్ , సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ

కోటపల్లి, జనవరి 23: తెలంగాణ పంచాయతీ కార్యదర్శి ఫెడరేషన్ మండల కమిటీని మంగళవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సరిగమల సదయ్య, ఉపాధ్యక్షులుగా తిరుపతి, శైలజ, సత్యనారాయణ, కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లం సందీప్, జాయింట్ సెక్రెటరీలుగా శ్రీవిద్య, తోకల రమేష్, కుడిమేత రమేష్, కోట శ్యామల, కోశాధికారిగా సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా సజ్జనపు శిల్ప, సమ్మయ్య, వెంకటేశ్వర్, రవికుమార్, క్రీడలు, సాంస్కృతిక విభాగం కార్యదర్శులుగా శివకృష్ణ, రాజశేఖర్, ప్రచార కార్యదర్శులుగా అనిల్‌కుమార్, తిరుపతిలు ఎంపిక కాగా కమిటీ సభ్యులుగా రాజన్న, స్వర్ణ, రమాదేవి, తిరుపతి, దామోదర్‌రెడ్డిలు, గౌరవ సలహాదారులుగా శ్రీనివాస్, తాజుద్దీన్‌లను ఎన్నుకున్నారు.

గూడెం ఆలయ దొంగతనం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

దండేపల్లి, జనవరి 23: దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణస్వామి దేవస్థానంలో గతేడాది ఆగస్టు 30న చోరీకి పాల్పడిన ఇద్దరు యువకులకు మంగళవారం లక్షెట్టిపేట జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎండి అసదుల్లా శరీష్ 3నెలల 10 రోజుల జైలుశిక్ష విధించారు. హన్మకొండకు చెందిన ఇద్దరు యువకులు పాశం ప్రణీత్(చింటు), మహమ్మద్ ఉమర్ ఫరూక్‌లు గూడెం దేవస్థానంలో హుండీ పగులగొట్టి నగదు, బంగారం, వెండి ఆభరణాలను దొంగించారు. దండేపల్లి ఎస్సై ప్రసాద్ దర్యాప్తు చేపట్టి నిందితులను లక్షెట్టిపేట కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నిందితులకు శిక్ష విధించారు.

ఆపరేషన్ స్మైల్ టీం తనిఖీలు

లక్షెట్టిపేట రూరల్, జనవరి 23: లక్షెట్టిపేట మున్సిపాలిటి పరిధిలోని పలు దుకాణాల్లో మంగళవారం ఆపరేషన్ స్మైల్ టీం తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ విజయ్ మాట్లాడుతూ పట్టణంలోని మూడు దుకాణాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించామన్నారు. వారిని తల్లిదండ్రులకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చిల్డ్రన్ వెల్ఫేర్ అధికారి ఇందిర ఏఎస్ఐ నాందేవ్, హెడ్ కానిస్టేబుల్ మున్వర్, కానిస్టేబుల్ రవీందర్ పాల్గొన్నారు.

రగ్బీ బాల్స్ అందజేత

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 23 : మంచిర్యాల జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ మంగళవారం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రూ.15 వేల విలువ చేసే రగ్బీ బాల్స్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ రగ్బీ క్రీడకు జిల్లాలో ఆదరణ లభిస్తుందన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలన్నారు. నాయకులు ప్రవీణ్, సురేష్, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దు



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డా. రమేష్

మందమర్రి టౌన్, జనవరి 23: విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దని, దేశ ప్రగతికి మీరే మూల స్తంభాలని వైద్యాధికారి రమేష్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొగాకు, గంజాయి, మత్తు పదార్థాలపై, పోటీ పరీక్షలో భయం అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారన్నారు. విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో మానసిక ఒత్తిడికి లోను కావద్దని తెలిపారు. మత్తుకు అలవాటు అయితే జీవితం దుర్భరం అవుతుందని, సకాలంలో నిద్రపోవాలని, వ్యాయామం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. ప్రిన్సిపాల్ కిష్టయ్య, సీహెచ్‌వో గంగాధర్, హెల్త్ సూపర్‌వైజర్ మల్లిక, ఎంఎల్‌హెచ్‌పీలు రాజేశ్వరి, స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ఒత్తిడిని జయించాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు అర్జున్ అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్‌లో పది, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల్లో విజయం సాధించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరీక్షల కాలం మొదలైనప్పటి నుంచి ప్రణాళికబద్ధంగా చదువుకోవాలన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి జయించాలంటే యోగా, ధ్యానంతోపాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశం చుకుని చదివితే మంచి స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య, సామాజిక చైతన్యవేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, చిన్న భీమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్టీపీపీ ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

జైపూర్, జనవరి 23: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్టీపీపీ నుంచి నలుగురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశామని ఎస్టీపీపీ ఈడీ బసివిరెడ్డి మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఉత్తమ అధికారిగా ఏజీఎం సివిల్ సత్యనారాయణప్రసాద్, జూనియర్ అకౌంటెంట్ రాయమల్లును ఎంపిక చేశామని, కొత్తగూడెంలో నిర్వహించే వేడుకల్లో సత్కరిస్తారన్నారు. అలాగే ఎస్టీపీపీలో నిర్వహించే ఉత్సవాల్లో ఇద్దరు ఉద్యో గులు సీనియర్ సెక్యూరిటీ గార్డు తీపుల గోపాల్, సబ్ ఓవర్సీస్ సివిల్ డిపార్టుమెంట్ అధికారి వేణును ఎంపిక చేశామన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ బాదవత్ శ్రీను, తండ్రి : బలీరాం, వృత్తి: వ్యాపారం, నివాసం: మొర్రిగూడ, మండలం: జన్నారం, జిల్లా : మంచిర్యాల రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లా పరిషత్ ఆదిలాబాద్ సబ్ జిల్లా లక్షెట్టిపేట రెవెన్యూ జిల్లా మంచిర్యాల రెవెన్యూ మండలం జన్నారం గ్రామ పంచాయతీ మరియు గ్రామము మొర్రిగూడ కోడ్ నెం. 1900008కు చెందిన నివేశన భూమి సర్వే నెంబర్ 57/ఇ విస్తీర్ణం 665.5 చదరపు గజములు దీనికి పూర్తిగా హద్దులు : తూర్పు : బాదవత్ బలీరాం గారి భూమి, పడమర : కెనాల్ రోడ్డు, ఉత్తరం : బాదవత్ శంకర్ నాయక్ గారి భూమి, దక్షిణం : బాదవత్ జమున గారి భూమి

పై స్థిరాస్తికి బాదవత్ శ్రీను గారు పూర్తి హక్కుదారులుగా ఉండి నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి మంచిర్యాల వారి వద్ద తనఖా పెట్టి యున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (07) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్ : 9849331558

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ప్రాంతీయ కార్యాలయము, కరీంనగర్
ఫోన్: 0878-2235411, 0878-2235664, 0878-2261292

లీజుకు ఆవరణ కావలెను

మంచిర్యాల జిల్లా గద్దెరేగడి- మంచిర్యాల వద్ద ప్రధానంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో బాగా నిర్మించబడి స్వాధీనతకు సిద్ధంగా ఉన్న / నిర్మాణంలో ఉన్న 1700 (+/-) 10% చ॥ అడుగుల కార్పెట్ ఏరియా గల కమర్షియల్ ఆవరణ బ్యాంకుకు లీజుకు కావలెను. తదుపరి వివరాలకు బ్యాంక్ వెబ్‌సైట్ www.unionbankofindia.com/ ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ www.tenders.gov.in ను దర్శించండి.

నిర్దిష్ట నమూనాలో బిడ్ల దాఖలుకు చివరి తేది : 13-02-2024న సా॥ 4-00 గం వరకు ఏ కారణం తెలుపకనే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు బ్యాంకు కలిగి ఉంది.

సం/- రీజనల్ హెడ్, కరీంనగర్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

పేరు మార్పు

నేను కొత్త మౌనిక, తండ్రి : శ్రీనివాస్ (పెళ్ళికి ముందుపేరు) నాపేరును "రౌతు మాధవి" గా (పెళ్ళి తరువాత పేరు) మార్చుకున్నాను. భర్త : రౌతు సాగర్, Q.No. SRT-194 హనుమాన్ బస్తీ, గ్రా & మం: బెల్లంపల్లి, జిల్లా : మంచిర్యాల
AJK-0000

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147